18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 10 డిసెంబర్ 2024 | పేజీలు 10

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 183 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ వచ్చిన అర్జీలకు**

**సకాలంలో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో అర్థవంతంగా పరిష్కారం చూపాలని రీ ఓపెన్‌కు తావు లేకుండా అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వచ్చిన అర్జీదారులకు తాగునీటి సౌకర్యం కల్పించి వారి సమస్యలను సావధానంగావింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండలస్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపారు. పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి అని, పెండింగ్ అర్జీలను త్వరిత గతిన అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, ఎస్డిసి దేవేంద్రప్ప తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా రెవెన్యూ -108, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్-10, రూరల్ డెవలప్మెంట్-2, మెడికల్ అండ్ హెల్త్-5, పంచాయతీరాజ్ 15, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-8, పోలీస్ శాఖ 7, అటవీ శాఖ-1, హౌసింగ్-2, ఏపీఎస్పీడిసిఎల్-1, ఎన్‌హెచ ఏఐ -1, డిసైబుల్డ్ వెల్ఫేర్ 1,స్కూల్ ఎడ్యుకేషన్ -4, వ్యవసాయ శాఖ-1, ఎస్ఇఆర్‌పి-4, ఏపీఐఐసి-1, జిఎస్‌డబ్ల్యూఎస్- 1, ఐసిడిఎస్ -1, ఎస్వి జూ-1, దేవదాయ శాఖ -1, తుడా -1, సివిల్ సప్లైస్-6, రాస్-1, వెరసి మొత్తం 183 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని గ్రీవెన్స్‌కు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# శాఖల వారీగా పురోగతిపై కలెక్టర్ సమీక్ష




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ఈ నెల డిసెంబర్ 11, 12 తేదీలలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో శాఖల వారీగా పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో జెసి శుభం బన్సల్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పురోగతి సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన

# కూటమి లక్ష్యం

**వైసిపి ప్రభుత్వం హయంలో రాష్ట్రాన్ని దోపిడి : మంత్రి కొల్లు రవీంద్ర**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తూ ప్రజల పక్షాన నిలబడుతోందని, గత ఐదేళ్ల పాలనలో వైసిపి అరాచకాలు సృష్టించి ప్రకృతి సంపదలను దోచుకున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి జిల్లా పరిధిలోని పార్లమెంటు కార్యాల యాన్ని సందర్శనలో భాగంగా సోమవారం రేణిగుంట రోడ్డులోని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయా నికి మంత్రి కొల్లురవీంద్ర విచ్చేశారు. పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, మాజీఎమ్మెల్యే సుగుణమ్మ, టౌన్‌బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం పార్టీకి సంబంధించిన విషయాలపై మంత్రి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఏర్పాటుచేసిన విలేక రుల సమా వేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్తంగా నూతన ఎక్సైజ్ పాలసీ విధానాలను తీసు కొచ్చారన్నారు.

గత వైసిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అరాచక విధానాలను రద్దు చేసి మద్యం ప్రియులకు నాణ్యమైన మధ్యాన్ని అందజేస్తున్నామని తెలియజేశారు. ఇసుక మాఫియా విధానానికి అడ్డుకట్ట వేసి వినియోగదారులకు ఉచితంగా ఇసుకను సరఫరా చేసే క్రొత్త పాలసీ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వంకే దక్కిందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో తెలుగుదేశంపార్టీ కార్యాలయాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. 40 సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీ నిరంతరం ప్రజల సేవకే నా జీవితం అంకితం అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నందమూరి తారక రామారావు సూక్తితో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందన్నారు. 164 స్థానాల్లో టిడిపి జనసేన భాజపా ఓటమి విజయం సాధించిందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాడు ఎన్టీఆర్ ప్రారంభించిన

మిగతా 2లో

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 68 ఫిర్యాదులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఎస్పీ కార్యాలయానికి వచ్చిన వారి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని,ఈ ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఫిర్యాదులు సివిల్ కేసులకు సంబంధపడినవి అయితే వాటిని కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని బాధితులకు అర్థమయ్యే విధంగా చెప్పి సూచనలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదుదారులు ఎస్పీ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు ఇచ్చారు. అందరితో జిల్లా ఎస్పీ మాట్లాడి సానుకూలంగా స్పందించి పరిష్కరించారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ కార్యాలయానికి 68 ఫిర్యాదులను వచ్చాయి వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు వారికి సంబంధిత పోలీస్ స్టేషన్/ సర్కిల్ కార్యాలయాలు/ సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను కూడా ప్రజాసమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తా మని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీలు రావిమనోహరాచారి శాంతి భద్రతల వారు పాల్గొన్నారు.




# జర్నలిస్టులపై బౌన్సర్లు దాడి

**జర్నలిస్టు నాయకుల ధర్నా**

తిరుపతి మోహన్ బాబు విద్యాసంస్థల వద్ద సుమన్ టీవీ మీడియా ప్రతినిధులపై విద్యాసంస్థల సిబ్బంది దాడికి పాల్పడడాన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు.

5లో



# పారదర్శక పాలనకూటమి లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

35 రూపాయలు పెన్షన్ 200 చేస్తే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం 2014లో 200 కు పెంచిందని, దేశంలో నిజంగా పెన్షన్లు ఇచ్చినటు వంటి రాష్ట్రం ఎక్కడైనా ఉందా అని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పురిమెట్ల కుమారి క్లస్టర్ ఇంచార్జ్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి, ఎం.కృష్ణ యాదవ్, పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరాచారి, జిల్లా కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, రాజయ్య,, మీడియా కోఆర్డినేటర్ చింత చెంగయ్య,, వాణిజ్య విభాగం అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, యూనిట్ ఇన్చార్జి రవిశంకర్ యాదవ్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పర్యటనలు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మంగళవారం వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలుగుదేశం నాయకులు తెలిపారు. మంగళవారం ఉదయం 9గంటలకు తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామంలో రెవిన్యూ సదస్సులో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున ఏడు గంగమ్మలు జాతర సందర్భంగా సారె సమర్పిస్తారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. కూటమి కుటుంబ సభ్యులు పాల్గొనాలని కోరారు.

## బొమ్మసముద్రం జాతీయ ఉత్తమ హెల్తీ పంచాయతీగా ఎన్నికవ్వడం గర్వంగా ఉంది

### జనసేన నాయకుడు ఎం.మహేష్ స్వేరో



**ఐరాల, మేజర్‌న్యూస్:** మండలంలోని కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొమ్మసముద్రం గ్రామపంచాయతీజాతీయ స్థాయిలో ఉత్తమ (హెల్తి) పంచాయతీగా ఎన్నిక కావడం చాలా గర్వకారణంగానూ, సంతోషంగాను ఉందని, అదే పంచాయతీ లోని తిరువణంపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు ఎం.మహేష్ స్వేరో తెలిపారు.

జాతీయ స్థాయిలో ఈ అవార్డు పొందిన వారికి దేశ ప్రధాని చేతుల మీదుగా కోటి రూపాయల నిధులు, సర్టిఫికెట్ అందజేస్తారని, బొమ్మసముద్రంపంచాయతీ దేశస్థాయిలో కీర్తి గడించడం అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. దీనికి కారకులైన సంబంధింత పంచాయతీ అధికారులు, డాక్టర్లు, నర్సులు, శానిటేషన్ సిబ్బంది, అన్ని డిపార్ట్మెంట్ల సిబ్బంది,పంచాయతీ ప్రజలకు మీడియా ముఖంగా హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో బొమ్మసముద్రం పంచాయతీ ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు.

## గ్రీవెన్స్ సెల్‌లో ఎంపీడీవోకు వినతులు

**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడు మండల పరిషత్ కార్యాలయంలోని సోమవారం ఎంపీడీవో అన్నపూర్ణారావు ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం జరిగింది. మండలంలోని పలు సమస్యల మీద అర్జీలు వచ్చాయన్నారు, ముఖ్యంగా ఒంటరి మహిళ పెన్షన్ కొరకు , ఇంటి నివేశ స్థలాల కొరకు, కొత్తగా గృహాలు కొరకు వినతులు వచ్చాయని ఎంపీడీవో అన్నపూర్ణ రావు తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




# 15న కరుణీకర్ అభ్యుదయ సేవా సంఘం 25వ వార్షికోత్సవం



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** 15వ తేదీ ఆదివారం స్థానిక ఎన్జీవో కాలనీలోని ఎస్బిఐ బ్యాంక్ మిద్దె పైన ఉన్నటువంటి ఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు తిరుపతి కరుణికర్ అభ్యుదయ సేవా సంఘం 25వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు ఎస్.సీతాపతి పిళ్లై తెలిపారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తామని అన్నారు.కరణం కులస్తులు సామాజిక సేవలో భాగంగా..తమ వంతు సామాజికంగా అందరికీ మెడికల్ క్యాంపు బ్లడ్ డొనేషన్ క్యాంపు కార్యక్రమాలు చేయడానికి తగిన విధంగా నిర్ణయించుకోవడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా కరణం కులస్తులు ఉన్నత విద్య చదువుకునే పిల్లలకు వారి చదువుకు తోడ్పాటుగా స్కాలర్షిప్ ఇచ్చే కార్యక్రమం మరియు వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. స్కాలర్షిప్పులు పొందాలనుకునే విద్యార్థులకు ఈనెల 14వ తేదీ వరకు వారి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు.కావున జిల్లాలోని కారణం కులస్తులు తమ కుటుంబాలతో సహా ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.మరిన్ని వివరాలకు 98495 07843 నెంబర్ను సంప్రదించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం కార్యదర్శి సి.రమణన్, కోశాధికారి పిఆర్.రవిశంకర్,ఉప కార్యదర్శి ప్రొఫెసర్ వి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మసముద్రం పంచాయతీకి జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డు

### సర్పంచ్ , సిబ్బందికి ఘన సన్మానం



**ఐరాల, మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని బొమ్మసముద్రం పంచాయతీకి జాతీయ స్థాయిలో ఉత్తమ హెల్తీ పంచాయతీగా ఎంపిక కాబడిన విషయం అందరికీ తెలిసిందే. దీనికి కారకులైన బొమ్మసముద్రం పంచాయతీ సిబ్బందికి,సెక్రటరీ,సర్పంచి,కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సిబ్బందికి జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉత్తమ హెల్తీ పంచాయతీ అవార్డు పొందిన సందర్భంగా ఈ జిల్లాలో తెచ్చుకోవడం చాలా గర్వకారణమన్నారు. దీనికి కారుకులైనటువంటి ప్రతి ఒక్క వివిధ శాఖ ల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు ఎన్నో తెచ్చుకోవాలని,జిల్లాలో అన్ని పంచాయతీలు మంచి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని దానికి తగిన సహాయ సహకారాలు ఎల్లపుడూ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ పార్వతి, ఇఓపిఆర్డి కుసుమకుమారి,సర్పంచ్ రఘు,ఎంపిడిఓ ధనలక్ష్మి,పంచాయతీ సెక్రటరీ మౌనిక పిహెచ్సి అధికారి డాక్టర్ స్వాతి సింధూర, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రీన్ అంబాసిడర్లు, ఎంపీటీసీ విజయ్ కుమారి, జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో పాల్గొన్నారు.



# రోడ్లపై దుమ్ముధూళితో బెంబేలెత్తుతున్న ప్రజలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం లోని పలు గ్రామాల్లో రోడ్డు పోవాలంటేనే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. చింతవరం గ్రామంలో సోమవారం టిప్పర్లును ఆపివేశారు. రోడ్లపై బూడిద లాంటి దానిని పోయడంతో టిప్పర్లు అధికంగా తిరగడం వలన అసలు రోడ్లపై ప్రయాణించే పరిస్థితి లేదని గ్రామస్తులు వాపోతున్నారు. రోడ్లపై తారును ఉపయోగిస్తే సరైన పరిష్కారం దొరుకుతుందని ఆరోపించారు. ఎన్నిసార్లు చెప్పిన చేస్తాము, చూస్తాము అని రోజులు వెల్లభుచుతున్నారన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సమస్య పరిష్కారం చేయకపోతే ప్రజలు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.



## ఉపాధి హామీ పనుల్లో అందరికీ పని

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పనుల్లో ప్రతి ఒక్కరికీ పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎపిఓ గిరిబాబు తెలిపారు. మండల పరిధిలోని తొణుకుమాల గ్రామ పంచాయతీలో గ్రామాల్లో అభివృద్ధి పనులు, కొత్త జాబ్ కార్డు మంజూరీపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎపిఓ ఉపాధి పనుల్లో నాణ్యత పరిమాణం బట్టి కలీలు చెల్లిస్తమన్నారు. గ్రామంలో ఉపాధి కూలీలు చనిపోయిన పేర్లు తొలగించుట ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్, గ్రామ సర్పంచ్ బొమ్మిళ్ల త్రివిక్రమ్, గ్రామ ఉపసర్పంచ్ అరిపినేటి విజయభాస్కర్, గ్రామపార్టీ అధ్యక్షులు రాగి చంద్రయ్య, మదనం బేటి భీమాచారి, గ్రామ కార్యదర్శి కావాలి వెంకటరమయ్యా, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వినయ్ మొగిలి గుంట, పంచాయతీ సెక్రటరీ నాగూర్ బాబు, చలపతి, భార్గవి, వాసు, మౌళి,పురేంద్ర, సుబ్బరాయుడు, గిరి, పాండు, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## అండర్ 14 రాష్ట్ర జట్టుకు గూడూరు యువకుడు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్ర అండర్-14 జట్టు గూడూరు యువకుడు వికాస్ ఎంపిక వడంపై నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మునిగిరీష్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గూడూరులోని అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికాస్ అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గూడూరు ఎసిఎ సబ్‌సెంటర్‌లో శిక్షణ తీసుకుంటున్న లీలా వికాస్‌తో పాటు ఈ సబ్ సెంటర్ నుండి ఇప్పటివరకు ఆరుగురు క్రీడాకారులు రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. కోచ్ లవకుమార్, క్లబ్ సెక్రెటరీ తూపిలి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు నూర్ మొహమ్మద్,మధు సుబ్రహ్మణ్యం, రజిని, విజయ, సంతానం, మహేష్, వెంకీ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.



## లోకాభిరాముడు విశ్వానికి ఆదర్శం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** లోకాభిరాముని జీవితం విశ్వానికి ఆదర్శమని ప్రవచన కర్త గరికపాటి రమేష్ బాబు అన్నారు. అన్నమాచర్య కళాక్షేత్రంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రవచనాలు నగర వాసులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రముఖ ప్రవచన కర్త గరికపాటి రమేష్‌బాబు సోమవారం సాయంత్రం వాల్మీకి రామాయణంలోని కిష్కింద కాండ అధ్యయనాన్ని పద్యాలతో సహా వివరించారు. అపహరణకు గురైన సీతాదేవిని వెతుక్కుంటూ రామచంద్రమూర్తి కిష్కింద చేరుకోవడం ఆంజనేయస్వామితోపాటు సుగ్రీవుడు, జాంబవంతుడు వంటి వీరులను కలుసుకొని సహాయం కోరడం వంటి ఘట్టాలను కళ్ళకు కట్టినట్టుగా వివరించారు. రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవచనకర్త గరికపాటి రమేష్ బాబును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సుబ్రహ్మణ్యంరెడ్డి, పద్మనాభం, సురేష్‌స్వామి, తిరుమలయ్య, వెంకట్రామయ్య, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, అన్నమయ్య కళామందిరం సిబ్బంది కోకిల పాల్గొన్నారు.



## టీడీపీ సీనియర్ నాయకుడిని ఆదుకోరా!

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** అభివృద్ధికే అహర్నిశలు కష్టపడి, అధికారంలోకి వచ్చిన పార్టీ అండగా నిలుస్తుంది. ఇంటిల్లిపాదీ సంతోషంగా ఉండొచ్చని భావించి జీవనోపాధికై చిరుఫల హార శాల నడుపు కొంటున్నాడు. తానొకటి తలిస్తే విధి ఇంకొకటి ఇచ్చిన చందంగా తయారైంది. ఈ చిత్రంలో అంపశయ్యపై భీష్ముడు పరుండినట్లు పరుండిన సీనియర్ నేత పరిస్థితి. కార్వేటినగరం మండలంలో వివిధ స్థాయిల్లో ఉంటూ పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తెచ్చి కష్ట కాలంలో తెదేపాకు అండగా నిలిచిన నాయకుడు మునికృష్ణ గత వారం రోజుల క్రితం విధి వంచనకు గురయ్యారు.కురిసిన భారీ వర్షానికి మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న చిరు హొటల్‌పై ఏళ్ల నాటి మర్రిచెట్టు కూలడంతో లోపల ఉన్న మునికృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు ఆస్పత్రికి తరలించి చేతులు దులుపుకొన్నారు. కాలు ఎముక విరగడంతో ఆపరేషన్ అనివార్యమైంది. కార్యకర్తకు ఏ చిన్న కష్టం వచ్చినా మేమున్నామంటూ దూసుకెళ్తున్న అధికార పార్టీకి చెందిన సీనియర్ నేతకు ప్రకృతి వల్ల కలిగిన ఇబ్బందిని తొలగించడానికి స్థానిక పాలకులు కనీసం పరామర్శకు కూడా నోచుకోకపోవడం దారుణమని ఈ తెలుగు తమ్ముడి పరిస్థితి పార్టీ వర్గాలను దీనంగా ప్రశ్నిస్తుంది. ఇకనైనా పాలకులు కార్యకర్తను ఆదుకుంటారా.



## కలవకూరులో ముగిసిన రెవెన్యూ సదస్సు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో భూ సమస్యల నిర్మూలన కొరకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం మండలంలోని కలవకూరు గ్రామంలో ప్రశాంతంగా ముగిసింది. గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యాక్రమానికి కలవకూరు గ్రామానికి చెందిన భూ భాదితులు రెవిన్యూ సదస్సులో పాల్గొని తహసీల్దార్ ఎస్.ద్వారకానాద్ రెడ్డికి అర్జీలను అందచేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులందరూ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి, మండల సర్వేయర్ పూజిత, గ్రామ రెవిన్యూ అధికారి వంశీ, సర్వేయర్ లక్షణ్, స్థానిక నాయకులు కాటూరు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వినియోగంలో లేని ఎన్టీపిపిఎల్ భూములపై పరిశ్రమల శాఖ సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం మన్నవరం వద్ద ఎన్బిపిపిఎల్ కంపెనీకి కేటాయించిన భూములలో వినియోగంలో లేని సుమారు 600 ఎకరాలు తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తే నూతన పరిశ్రమల స్థాపనకు వాటి అవసరాలకు కేటాయించుటకు అవకాశం ఉంటుందని శ్రీకాళహస్తి మన్నవరం ఎన్బీపీపీఎల్ ప్రతినిధులకు పరిశ్రమలశాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం విజయవాడ నుండి వర్చువల్ విధానంలో సెక్రటరీ పరిశ్రమల శాఖ యువరాజ్ ఎండి ఏపిఐఐసి అభిషిక్త కిషోర్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌లతో కలిసి ఎన్బిబీపీఎల్ పరిశ్రమల ప్రతినిధులతో వర్చువల్ విధానంలో సదరు పరిశ్రమలో వినియోగంలో లేని సుమారు 600 ఎకరాల అంశంపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ మన్నవరం వద్ద ఎన్టీపిసి, బిహెచ్ఈఎల్ పవర్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఎన్బిపిపిఎల్ పవర్ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమకు గతంలో 2009 సం.లోనే భూములు కేటాయించిన నేపథ్యంలో పరిశ్రమ వినియోగంలో లేని సుమారు 600 ఎకరాల స్థలాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని, తద్వారా ఏదైనా నూతన పరిశ్రమలకు సదరు భూమిని కేటాయించి పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలపగా సదరు కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వారి పరిధిలో సదరు అంశం ఉందని వివరించారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపడానికి తగు చర్యలు తీసుకోవాలని ఎండి ఏపీఐఐసికి పరిశ్రమలశాఖ కార్యదర్శి సూచించారు. ఈ వర్చువల్ సమావేశంలో జిల్లా ఏపీఐఐసి అధికారులు పాల్గొన్నారు.



## సరస్వతి విగ్రహ ఏర్పాటుకు విరాళం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ మండలం, మంగళంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (మంగళం ట్రెండ్స్) లో చదువులతల్లి సరస్వతి విగ్రహ ఏర్పాటుకు 47,828 రూపాయలను తిరుపతికి చెందిన వ్యాపారవేత్త విశ్వనాథ నాయుడు విరాళం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులు నాయుడును ఆయన కలిసి డీడీని అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కేశవులు నాయుడు విరాళం అందజేసిన దాత విశ్వనాథం నాయుడుని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల నందు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 814 మంది విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్‌కు సంబంధించి 104 మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాల ఆవరణలో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహం లేకపోవడం లోపంగా కనిపించిందని అన్నారు.విగ్రహాన్ని వెంటనే ప్రతిష్టించాలని ఉపాధ్యాయులు భావించి పాఠశాల యాజమాన్య కమిటీతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించి టీటీడీ వారికి విగ్రహాన్ని తయారు చేసి ఇవ్వాలని విన్నవించడం జరిగింది అన్నారు. దీనికి స్పందించిన టిటిడి వారు మూడున్నర అడుగుల విగ్రహం తయారీకి 95వేల,656 రూపాయలు నిర్ణయించారని, పాఠశాలకు కాబట్టి 50 శాతం రాయితీ ఇచ్చి 47 వేల 828 రూపాయలకే విగ్రహం తయారు చేసి ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన తర్వాత సరస్వతీ పూజను నిర్వహించడానికి దాతలు సహకరించాలని ప్రధానోపాధ్యాయుడు కేశవులు నాయుడు పిలుపునిచ్చారు.




## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ నాయుడు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజల వద్దకు వెళ్లి భూ వివాదాలు పరిష్కరించేందుకే కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో ప్రజల సమస్యలను కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగి ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామాలలోని పరిష్కార దిశగా సీఎం నారా చంద్రబాబునాయుడు ఆలోచన చేసి ప్రజల సమస్యలను తీర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని, మండలంలోనిప్రతి ఒక్కరూ ఈ గ్రామ రెవెన్యూ సదస్సును సద్వినియోగపరచుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు.సోమవారం ఓజిలి మండలం మానమాల గ్రామంలో తహసిల్దార్ పద్మావతి, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ఈ రెవెన్యూ సదస్సుకు విశేష స్థాయిలో స్పందన లభిస్తోందని, రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న భూ కొలతల్లోని తేడాలు, సర్వే నెంబర్లు మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య, భూ విస్తీర్ణంలో తేడాలు, ఈ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూములు పరాదినం వంటి వాటికి గ్రామంలోని పరిష్కరించేందుకు ఒక చక్కటి వేదిక గ్రామ రెవెన్యూ సదస్సు అని ఆయన తెలిపారుఅనంతరం రెవెన్యూ అధికారులతో కలసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటిపై ఒంటరి ఏనుగు దాడి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని బండమీద జలారపల్లె గ్రామ శివారు ప్రాంతాలలో రైతు రెడ్డప్ప పొలం వద్ద నివాసం ఉంటున్నాడు.సోమవారం ఉదయం 5గంటల 30 నిమిషాలకు వంటరి ఏనుగు అటవీ ప్రాంతం నుండి పొలాల వైపురావడం జరిగింది. ఈ ఒంటరి ఇంటిపై ఏనుగు గోడ తోసి వేయడంతో రెడ్డప్ప కుటుంబ సభ్యులు ఒంటరి ఏనుగును చూసి భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. నివాసంలో ఉన్న రాగులు, బియ్యం వస్తువులను ఆరగించి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని సమీప రైతు చెంగల్ రాయలు ఎఫ్ఆర్ఓ నారాయణకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే ఎఫ్ఆర్ఓ సంబంధిత ఎఫ్ఎస్ఓ సుకుమార్‌కు తెలపడంతో ఆ బీట్‌కు సంబంధించిన గార్డ్ హైమావతి వెంట పెట్టుకొని ఏనుగు దాడి చేసిన నివాసం వద్దకు వెళ్లారు. అక్కడ రైతులతో ఫారెస్ట్ అధికారులు మాట్లాడి సమస్యను పరిష్కరించారు. వెంటనేబాణాలు తీసుకొనిపైకి వేసుకుంటూ ఒంటరి ఏనుగును అటవీ ప్రాంతంలోకిపంపి వేశారు.సంబంధిత రైతుకు జరిగిన నష్టాన్ని పై అధికారులకు తెలిపి నష్టపరిహారం అందే విధంగాచర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా సోలార్ పెంచింగ్ ను గబ్బిళ్ళకోటూరు నుండి కొత్తపల్లి వరకు అక్కడినుండి కాల్వపల్లి వరకు సోలార్ పెంచింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏనుగులు పంట పొలాల వైపు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్న ఎక్కడో ఒక ప్రాంతానికి ఏనుగులు చేరుకొని రైతులు పండించిన పంట పొలాలనుధ్వంసం చేస్తూనే ఉన్నాయి.వెంటనే సంబంధిత రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై పలమనేరు ఎఫ్ఆర్ఓ నారాయణను వివరణ కోరగా నష్టపోయిన రైతుకు తక్షణ సహాయం కింద 3వేలు రూపాయలను అందించామన్నారు.



# నైపుణ్యాభివృద్ధి కేంద్రాల పనితీరు ఎలా ఉంది

**- పార్లమెంటులో ప్రస్తావించిన ఎంపీ మద్దిల గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** నైపుణ్యాభివృద్ధి కేంద్రాల పనితీరు గురించి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సోమవారం పార్లమెంటు లో ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ వివరాలను కోరారు. దేశంలో ప్రస్తుతం పనిచేస్తున్న నైపుణ్యాభివద్ధి కేంద్రాల సంఖ్య, గత మూడు సంవత్సరాలలో ఈ కేంద్రాల్లో శిక్షణ, ఉపాధి పొందిన లబ్ధిదారుల సంఖ్య, గత మూడు సంవత్సరాలలో కేటాయించిన నిధులు, ఖర్చు చేసిన నిధుల వివరాలు రాష్ట్రాల వారీగా వివరాలను వెల్లడించాలని కోరారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు శిక్షణ, నియామకాలు అందించడానికి ప్రభుత్వ ప్రైవేట్ రంగ పరిశ్రమలకు సహకారం అందించినట్లయితే వివరాలు కూడా తెలుపవలసింధిగా కోరారు. ఈ ప్రశ్నకు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాదనం ఇస్తూ భారత ప్రభుత్వ స్కిల్ ఇండియా మిషన్ యువత భవిష్యత్తు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకొనేందుకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ఆధర్వంలోని స్కిల్ ఇండియా మిషన్ ద్వారా నైపుణ్యం, రీ-స్కిల్, అప్-స్కిల్ ట్రైనింగ్‌ను ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, జన్ శిక్షన్ సంస్థాన్, నేషనల్ అప్రెంటీస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్, క్రాఫ్ట్స్‌మన్ ట్రైనింగ్ స్కీమ్ (ఐటిఐలు) ద్వారా దేశవ్యాప్తంగా సమాజంలోని అన్ని వర్గాలకు వివిధ పథకాలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, ఇన్‌స్టిట్యూట్‌ల ద్వారా అందిస్తుందని తెలియజేశారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా 365 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలలో 21-22 ఆర్థిక సవత్సరంలో 13,199, 22 -23 ఆర్థిక సవత్సరంలో 5,798 23 -24 ఆర్థిక సవత్సరంలో 32,421 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జన్ శిక్షన్ సంస్థాన్ ద్వారా 6 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలలో 21-22 ఆర్థిక సవత్సరంలో 11699, 22 -23 ఆర్థిక సవత్సరంలో 16200, 23 -24 ఆర్థిక సవత్సరంలో 10800 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. నేషనల్ అప్రెంటీస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ ద్వారా 1097 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలలో 21-22 ఆర్థిక సవత్సరంలో 15,722, 22-23 ఆర్థిక సవత్సరంలో 16,203, 23-24 ఆర్థిక సవత్సరంలో 21, 701 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. క్రాఫ్ట్స్‌మన్ ట్రైనింగ్ స్కీమ్ ద్వారా 522 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలలో 21-22 ఆర్థిక సవత్సరంలో 45,612, 22 -23 ఆర్థిక సవత్సరంలో 48,110, 23 -24 ఆర్థిక సవత్సరంలో 50,568 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన క్రింద గత మూడు ఆర్థిక సంవత్సరాలలో రూ. 48.42 కోట్లు, జన్ శిక్షన్ సంస్థాన్ ద్వారా రూ. 9.70 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినట్లు తెలియజేశారు.



## పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీలు సత్వరమే పరిష్కరించండి : చిత్తూరు కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయం లోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ ,డిఆర్ఓ కె. మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదు త్వరగా చేపట్టండి

**: మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదును త్వరితగతిన పూర్తిచేయాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఆదేశించారు. సోమవారం సుగుణమ్మ నివాసం వద్ద ఒకటవ డివిజన్ నుంచి 25 వ డివిజన్ వరకు సంబంధించిన క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అక్టోబర్ 10న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారని సుగుణమ్మ తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు చేపడుతున్న సభ్యత్వ నమోదుకి 20 రోజులు మాత్రమే సమయం ఉందని, త్వరగా సభ్యత్వ నమోదును పూర్తి చేసి ఇదేం కర్మ, బాదుడే బాదుడు, మహిళా శక్తీ కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించి రాష్ట్రంలోనే మొదట స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. ఇంకా సభ్యత్వం నమోదు చేసుకొని వారిని గుర్తించి వారికి సభ్యత్వం చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు పార్లమెంటు ఇన్చార్జి శివారెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు శ్రీధర్ వర్మ, బుల్లెట్ రమణ, సురా సుధాకర్ రెడ్డి, కంకణాలు రజనీ కాంత్ నాయుడు, పాటకం వెంకటేష్, మన్యం శ్రీనివాసులు, మేడికుర్తి విశ్వనాథం, ఆముదాల తులసిరాం, సుబ్రహ్మణ్యం, రాజారాం, వివిధ డివిజన్లో అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాణిపాకం శ్రీ వరసిద్ధిని సేవలో ప్రముఖులు

**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వినాయక స్వామి వారిని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు కుటుంబ సభ్యులు, ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదరం, కడప శాసన మండలి సభ్యులు భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డి వంటి పలువురు ప్రముఖులు సోమవారం దర్చించు కున్నారు. ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఎఈఓ రవీంద్ర బాబు అర్చకులు ,, ఆలయ సూపర్ డెంట్ వాసు,టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబు, బాలజీనాయుడు, వేదపండితులు స్వాగతం పలికారు.అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వర చన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన అనంతరం ఆలయ ఎఈఓ రవీంద్రబాబు చేతులు చేతులు మీదుగా స్వామివారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేశారు.



# రెవెన్యూ సదస్సుకు 25 ఫిర్యాదులు




**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** భూ సమస్యలపై అనేక పిర్యాదులు వస్తున్నాయని రెవెన్యూ సదస్సులను ఈ నెల 6 నుండి జనవరి 8 వరకు నిర్వహించనున్న నేపత్యంలో అందరూ ప్రజా ప్రతినిధులు, ఎన్జీఓలు, రైతుసంఘాల ప్రతినిధులు రెవిన్యూ సదస్సుల నిర్వహణకు హాజరై విజయవంతం చేయాలని, భూ ఆక్రమణకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తహశీల్దార్ హనుమంతు పేర్కొన్నారు. మండలంలోని దుర్గసముద్రం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా పలమనేరు రెవెన్యూ డివిజినల్ అధికారిణి భవాణి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూములకు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో ఒక నిర్దేశిత ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేశామని పేర్కొన్నారు. ఈ సదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహెూల్డ్ మరియు సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందని, రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఉదాహరణకు సర్వే, అడంగల్, 1-బి రికార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ రోజు మినహా మిగిలిన రోజులలో వచ్చే అర్జీలకు నిర్దేశిత రుసుములు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ ప్రకారం,రెవెన్యూ సదస్సులు ప్రతి రోజూ ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహిస్తారన్నారు. అనంతరం గ్రామస్తులనుండి పిర్యాదులు స్వీకరించారు. మొత్తం 25 పిర్యాదులు అందాయని, అందులో రెండు స్మశాన వాటికకు సంబందించినవని, మొత్తానికి మూడు పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ రమణ, ఘణి, రెవెన్యూ సిబ్బంది, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ , రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి : కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక పరిధి లోని ఐదవ వార్డు పోలీస్ కాలనీ వద్ద కాలువను కమిషనర్ పి నరసింహ ప్రసాద్ పరిశీలించారు. కౌన్సిల్ సమావేశంలో కాలువను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు సోమవారం కమిషనర్, స్థానిక కార్పొరేటర్, ఇంజనీరింగ్ అధికారులు పోలీస్ కాలనీ వద్ద కాలువను పరిశీలించారు. కాలువ అవుట్లెట్ విషయమై చర్చించారు. అనంతరం కట్టమంచి బైపాస్ రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, కార్పొరేటర్ హరిణిరెడ్డి, ఏఈ లోకేష్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఏడు గంగమ్మల జాతర వైభవంగా నిర్వహిస్తాం : ఈఓ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయ ఏడు గంగమ్మల ఆలయంలో 10తేది నుండి 11వ తేదీ వరకు శ్రీ ఏడు గంగమ్మలు జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని అని శ్రీకాళహస్తిశ్వర స్వామి దేవస్థానం ఈవో టీ బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సందర్భంగా ఈనెల 10-12-2024వ తేదీ మంగళవారం సాయంత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుంచి ఏడు గంగమ్మలకు సారెను సమర్పించడం జరుగుతుంది అని తెలిపారు.

## జర్మనీ పర్యటనకు వీసీ ఉమ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంచార్జీ విసి ఆచార్య ఉమ వెన్నం ఉన్నత విద్య, సైన్స్ కో-ఆపరేషన్ సంస్థల సహకారం కోసం 8 నుంచి 14 వరకు జర్మనీ పర్యట నకు వెళ్లారు. 2024 ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ విజిటర్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా జర్మనీ, వారి ప్రజల సంస్కృతి గురించి ఇతర దేశాల నుండి వచ్చిన అతిథులతో కలిసి, ప్రత్యక్ష అనుభవం పొందే అవకాశం ఇవ్వాలని ఈ పర్యటన లక్ష్యం అన్నారు. ఈ పర్యటన సహకార పరిశోధన, విద్యార్థి, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు, డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు, సాంస్కృతిక సహకారాలకు సంబంధించి జర్మన్ విద్యా సంస్థలతో భాగస్వామిగా ఉండటానికి మరింత సహకారాన్ని అందిపుచ్చుకోవడం ముఖ్య ఉద్దేశం అని విసి ఉమ తెలిపారు.



## నెల్లూరు-చెన్నై హైవే విస్తరించండి

**- పార్లమెంటులో ప్రస్తావించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కలకత్తా-చెన్నై జాతీయ రహదారి -16 నెల్లూరు నుంచి చెన్నై వరకు రహదారిని 4-లేన్ నుంచి 6-లేన్‌గా మార్పు చేయాలని ప్రత్యేక అధికరణ 377 ద్వారా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో ప్రస్తావించారు. ఇందులో బాగంగా ముఖ్యంగా కృష్ణపట్నం ఓడరేవు, శ్రీ సిటీ, మేనకూరు వంటి పారిశ్రామిక ప్రాంతాలుండడంతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉందని ఎంపీ గుర్తు చేశారు. పారిశ్రామిక రవాణా వృద్ధి కారణంగా భారీగా సరుకులు తరలించడంతో పాటు 4-లేన్ రహదారి పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి సరిపోవడం లేదని సభ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. దీంతో ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం పెరిగాయని వివరించారు. హైవే విస్తరణ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని ఎంపీ పేర్కొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన జపాన్-హిరోషిమా రాష్ట్ర ప్రతినిధుల బృందం

**తడ (శ్రీసిటీ) మేజర్‌న్యూస్:** జపాన్‌లోని హిరోషిమా రాష్ట్రానికి చెందిన నలుగురు సభ్యుల ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం సోమవారం శ్రీసిటీని సందర్శించింది. హిరోహరు సకనే నేతృత్వంలోని బృంద సభ్యులకు శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రత్యేకతలు, విభిన్న ఉత్పాదక రంగాలలో అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక కేంద్రంగా దీని సామర్థ్యం, ఇక్కడ పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రదర్శన ద్వారా వారికి వివరించారు. 30కి పైగా జపనీస్ కంపెనీల స్థాపనతో భారతదేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ పరిశ్రమల కేంద్రంగా గుర్తింపు పొందడం శ్రీసిటీ ప్రత్యేకతగా ఆయన పేర్కొన్నారు. పర్యటనలో చురుగ్గా పాల్గొన్న ప్రతినిధులు, శ్రీసిటీలోని వివిధ అంశాల గురించి నిశితంగా ఆరాతీసి వివరాలు తెలుసుకున్నారు. వస్తు తయారీ, సరఫరా గొలుసు, లాజిస్టిక్స్ సంస్థల ఏర్పాటుతో ముడిపడిన శ్రీసిటీ పారిశ్రామిక అనుకూల వాతావరణం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.






వివిధ రంగాలలో వ్యాపార అవకాశాలను అన్వేషించారు. అద్భుత పర్యావరణ వ్యవస్థతో నిర్మాణాత్మక పారిశ్రామిక పార్కును అభివృద్ధి చేయడంలో శ్రీసిటీ యాజమాన్య కృషిని అభినందించారు. ఈ పర్యటనపై హర్షం వ్యక్తం చేసిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, భారత్, జపాన్ దేశాల మధ్య వ్యాపార బంధం మరింత బలపడేందుకు ఈ పర్యటన ముఖ్యమైన ముందడుగుగా తన ప్రకటనలో వ్యాఖ్యానించారు. హిరోషిమా వ్యాపారవేత్తలు శ్రీసిటీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇది దోహదపడుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతినిధుల బృందంలో హిరోషిమా ప్రభుత్వ అధికారి యుద్దై హరున్, హిరోషిమా బ్యాంక్ లిమిటెడ్‌కు చెందిన తకుషి కొసాకా, హిరోకి ఒనిషి పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన రాగల ఆనంద్ గౌడ్




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ బూత్ వైకాపా నేతల దొంగ ఓట్లు అడ్డుకున్నందుకు పెట్టిన కేసులు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ కోర్టుకు హాజరయ్యారు. గత సంవత్సరంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ పోలింగ్ బూతులో వైకాపా నేతలు దొంగ ఓట్లు వేస్తుంటే రాగల ఆనంద గౌడ్, మరో నలుగురు అడ్డుకు న్నారు. దీంతో వారిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. ఇందులో భాగంగా సోమవారం రాగల ఆనంద గౌడ్ తో సహా 22వ డివిజన్ అధ్యక్షుడు గుర్రం బాలయ్య, పట్టణ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు జి డేనియల్ హాజరయ్యారు. వీరికి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినకర్ న్యాయ సహాయం అందించారు.

## వికసిత్ భారత్ పై గవర్నర్ ముఖాముఖి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ యువజన దినోత్సవం (ఎన్వైసి - 2025) కూ వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పేరును దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో భాగం చేసేందుకు యువత, విద్యార్థిని, విద్యార్థుల ఆలోచనలను, దృక్పథాలను భారతదేశ వికసితానికి ఉపయోగించాలని భావించి, అందులో భాగంగా "వికసిత్ భారత్ క్విజ్ చాలెంజ్" తీసుకువచ్చి విద్యార్థులను భాగస్వామ్యం చేశారు. ఈ క్విజ్ ద్వారా విద్యార్థులలో భారతదేశ ముఖ్యమైన మైలు రాళ్ళు, విజయాల పట్ల అవగాహనను, జ్ఞానాన్ని పరీక్షించడానికి, తద్వారా దేశ పురోగతి, చారిత్రాత్మక ఘట్టాలు, విజ్ఞాన శాస్త్రం, సాంస్కృతిక వారసత్వం, ఆర్థిక పురోగతిపై విద్యార్థులలో అవగాహనను పెంచి చైతన్యవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుంచి చాలా తక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకోవడంతో రాష్ట్ర గవర్నర్ కార్యాలయం నేరుగా విశ్వవిద్యాలయ ఉపకులపతు లతో చర్చలు ప్రారంభించారు. అందులో ఈ కార్యక్రమం మంగళవారం ఆఖరి రోజు కావడంతో ఉపకులపతి గవర్నర్ కార్యాలయం ముఖాముఖి నిర్వహించింది. నేడు అర్ధరాత్రి 12 గంటల వరకు దీనిలో నమోదు చేసుకొని, ఐదు నిమిషాల లో పది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది. ఇందులోని విజేతలకు రాష్ట్రంలో స్థాయిలో మరో క్విజ్ పోటీని నిర్వహించి యువజన జయంతికి వారిని పంపడం జరుగుతుంది. అక్కడ విజేతలుగా నిలిచిన వారికి లక్ష రూపాయల నగదు బహుమతులు లభించనున్నాయి. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ అందరి విద్యార్థులు విద్యార్థులతో ఆన్లైన్ లో పేరు నమోదు చేసుకొని, క్విజ్జు కూ పోటీ పడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ కళాశాల ప్రిన్సిపాల్స్, సిడిసి డిన్, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.






## జర్నలిస్టులపై బౌన్సర్లు దాడి
# జర్నలిస్టు నాయకుల ధర్నా..

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి మోహన్ బాబు విద్యాసంస్థల వద్ద సుమన్ టీవీ మీడియా ప్రతినిధులపై విద్యాసంస్థల సిబ్బంది దాడికి పాల్పడడాన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు.తిరుపతి జిల్లా ఏ రంగంపేట వద్ద గల మోహన్ బాబు విద్యా సంస్థల వద్దకు సోమవారం న్యూస్ సేకరణ కోసం వెళ్లిన సుమన్ టీవీ ప్రతినిధి ఉమాశంకర్, కెమెరామెన్ లపై మోహన్ బాబు విద్యాసంస్థల సిబ్బంది విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు, కెమెరా ను ధ్వంసం చేశారు ,విషయం తెలుసుకున్న తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి ఇతర జర్నలిస్ట్ సంఘాల నాయకులు , మీడియా ప్రతినిధులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు గా పదేపదే చెప్పుకునే మోహన్ బాబు విద్యాసంస్థల్లో మీడియా ప్రతినిధులపై వారి సిబ్బంది దాడికి పాల్పడటన్ని తీవ్రంగా ఖండించారు. మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మోహన్ బాబు విద్యా సమస్థలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## పీజీఆర్ఎస్‌కు తొమ్మిది వినతులు: కమిషనర్

**- చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ పి. నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు తొమ్మిది వినతులు అందినట్లు కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు అందించిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. గతవారం అందిన అర్జీల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పీజీఆర్ఎస్ ద్వారా అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం - 5, ఫించన్లు -3, టౌన్ ప్లానింగ్ -1 చొప్పున మొత్తం తొమ్మిది వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్, ఎంహెచ్ఓ డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, అధికారులు పాల్గొన్నారు.



## మామిడి పంట బీమాను సద్వినియోగం చేసుకోండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండల ఉద్యాన అధికారి సునీల్ మాట్లాడుతూ మామిడి పంటకు భీమా చేసుకోవాలని కోరారు . డిసెంబర్ 15 వరకు గడువు ఉందని తెలిపారు . రైతులు 1750ల ఎకరాకు చెల్లించి భీమా పొందవచ్చు. ఒకవేళ వాతవరణ వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లితే 35000ల బీమా వస్తుందని తెలిపారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్సు ఇండియా కంపెనీ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పంటల భీమా పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఇతర వివరాలకు పంచాయతీలోని రైతుసేవ కేంద్రాలను సంప్రదించవలసిందిగా కోరారు.

## సౌత్ జోన్ టోర్నమెంటుకు విద్యార్థుల ఎంపిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బాస్కెట్ బాల్ మహిళా టోర్నమెంటుకు శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి భద్రమణి తెలిపారు. ఈనెల 20వ తేదీ కొట్టాయంలోని ఎంజి యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్ బాల్ మహిళా టోర్నమెంట్ కు డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థినిలు ఎం హర్షిత, పి స్వాతి, అలాగే 27వ తేదీన యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ లో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖో-ఖో (మహిళ) టోర్నమెంట్ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంటులకు ఎంపికైన విద్యార్థినిలను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి భద్రమణి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి భారతి, ఫిజికల్ డైరెక్టర్ ఇంచార్జ్, ప్రవల్లిక పాల్గొన్నారు.

## గాలేరు - నగరి సృజల స్రవంతి ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పి.సుధారాణి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గాలేరు నగరి సృజల స్రవంతి ప్రాజెక్ట్ (జిఎన్ఎస్ఎస్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పి..సుధారాణి బాధ్యతలు స్వీకరించి అనంతరం సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ను మర్యాద పూర్వకముగా కలిశారు.

## దేవాంగ సంక్షేమ సంఘం నేతలకు ఘన సన్మానం

– పులి రామచంద్రయ్య



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** రాజమండ్రిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. దేవాంగ సర్వసభ్య సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యస్వామి. ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి శివ శంకరయ్య. కోశాధికారి కొండపల్లి పరమేశ్వరరావుకి శ్రీకాళహస్తి మాజీ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పులి రామచంద్రయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## లారీని ఢీకొని అపాచీ కార్మికుడు మృతి



**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు సెజ్‌లో ఉన్న అపాచీ పరిశ్రమలు పనిచేస్తున్న కార్మికుడు లారీని ఢీకొని మృతి చెందాడు. స్థానిక పోలీసులు వివరాల మేరకు సూళ్లూరుపేట పట్టణంలోని పాల వల్ల వారి వీధిలో నివాసం ఉంటున్న తులసిరామ్ అపాచీ కంపెనీలో ఎనిమిది సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు సోమవారం ఇంటివద్ద డ్యూటీకి వెళుతున్నట్లు చెప్పి కంపెనీ వద్దకు వెళ్లి డ్యూటీ కి వెళ్లకుండా తన స్నేహితుని వద్ద మోటర్ బైక్ తీసుకొని తిరిగి జాతీయ రహదారివైపు వస్తుండగా కంటైనర్ లారీ వెనక నుండి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తడ ఎస్సై కె కొండపనాయుడు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మైనర్ బాలికపై హత్యాచారయత్నం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మైనర్ బాలికపై హత్యాచారయత్నం కేసు నమోదు అయినట్లు ఎస్సై రాజ కుమార్ తెలిపారు. నిన్నటి రోజు రాత్రి తేదీ రాత్రి 11:00 గంటలకు కార్వేటినగరం మండలం, ఓ గ్రామానికి చెందిన హరిజనవాడ కు చెందిన అతను కార్వేటినగరం మండలం, హరిజనవాడకు చెందిన మైనర్ బాలిక కు పల్లిపట్టు సినిమాకు తీసుకొని వెళ్తాను అని మాయమాటలు చెప్పి గ్రామ సమీపంలోని పొలాల వద్దకు తీసుకుని వెళ్లి అక్కడ ఆమెను బలవంతంగా అత్యాచారం చేసినాడని ఈ రోజు ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు.

# మహిళలకు రక్షణ టోల్ ఫ్రీ నెంబర్‌లపై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం బాలికలకు రక్షణ టోల్ ఫ్రీ నంబర్లపై సోమవారం కొప్పరవాండ్లపల్లిలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.కే.హైమావతి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు రక్షణకై కల్పించిన వివిధ టోల్ ఫ్రీ నెంబర్స్112,181,1091,1098,1930 తెలియజేశారు. మహిళలు గృహింస అత్యాచారాలు పని ప్రాంతాలలో లైంగిక వేధింపులు, ప్రయాణాలలో లైంగిక పరమైన ఇబ్బందులు కలిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోజురోజుకు బాలికలపై మహిళలపై లైంగిక వేధింపులు దాడులు పెరుగుతున్నాయని, వాటిని అడ్డుకునేందుకు తమకు కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్లను వినియోగించుకొని రక్షణ పొందాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన కూడా పడకుండా జాగ్రత్త పడాలని తెలియజేశారు. ఈ మధ్యకాలంలో లోన్ ఆప్స్ ద్వారా చాలామంది ఇబ్బందులు పడుతున్నారని మహిళలు ఈ లోన్ ఆప్స్ ద్వారా ట్రాప్ చేయబడుతున్నారని అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది ప్రీతి మహిళలు పాల్గొన్నారు.

# వైద్య అధ్యాపకులకు శిక్షణ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం, తమిళనాడు సీ.ఎం.సి వేలూరు వైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో వైద్య అధ్యాపకులకు బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్ మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న



ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎ.చంద్రశేఖరన్ మాట్లాడుతూ నిరంతర వైద్య విద్య కార్యక్రమంలో భాగంగా వైద్య అధ్యాపకులకు వైద్య విద్య బోధనలో నూతన పద్ధతిలో గురించి పూర్తి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులు నేషనల్ మెడికల్ కమిషన్ వారి ఆదేశాల మేరకు వైద్య అధ్యాపకులకు వైద్య విద్యలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మెలకువలు, నూతన విద్య వైద్య బోధన పద్ధతులు గురించి తెలియజేశారు. యుజీ. పీజీ వైద్య విద్యార్థులకు ఇలాంటి వర్క్ షాప్స్ ఎంతో అవసరమని తెలిపారు. పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో ఇలాంటి వర్క్ షాప్స్ దోహదపడుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 30 మంది వైద్య అధ్యాపకులు పాల్గొని వైద్య విద్యపై శిక్షణను పొందారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.ఎస్.కిరీటి, సిఎంసి వేలూరు వైద్య కళాశాల (అబ్జర్వర్) పర్యవేక్షకులు డాక్టర్ రమ్య, జనరల్ మెడిసిన్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సునీత, డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ స్రవంతి డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామసభల్లో రైతుల సమస్యలు పరిష్కారం

- మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు భూమి రీసర్వే లో వచ్చిన భూ సమస్యల పరిష్కార గ్రామసభను మండలంలోని అనిచెర పడగండ్లపల్లి అనికేర వడ గాండ్లపల్లి బెల్లకోగిలా రెవెన్యూ గ్రామంలో సోమవారం నిర్వహించారు.రీసర్వే గ్రామసభలో వివిధ రకాల భూ సమస్యలకు సంబంధించి రైతుల నుంచి రెవెన్యూ అధికారులు అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా భూమి రీసర్వే తాసిల్దార్ శివయ్య మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు ఎటువంటి భూసమస్యలు లేకుండా పరిష్కరించాలనే ధ్యేయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రీసర్వే గ్రామసభలు నిర్వహిస్తోందని అన్నారు.గ్రామాల్లో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.గ్రామసభల్లో అందిన అర్జీల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.రైతుల భూమి వెబ్ ల్యాండ్‌లో ఉన్న భూమికి మధ్య వ్యత్యాసం ఉంటే తగిన ఆధారాలతో సదరు గ్రామ సభలో అర్జీలు ఇవ్వవచ్చునని తెలిపారు.అంతేకాక రీసర్వేలో జాయింట్ ఎల్‌పిఎంలుగా ఉన్న భూములను సబ్‌డివిజన్ చేసేందుకు రైతులు దరఖాస్తు ఇవ్వవచ్చని తెలిపారు.దారి సమస్యలు గాని,ఎటువంటి భూ సమస్యలు ఉన్నప్పటికీ సదరు గ్రామానికి సంబంధించి రెవెన్యూ సమస్యలను గ్రామసభలో అర్జీ రూపంలో ఇవ్వవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు విఆర్ఓ ఆశలత సర్వేర్ సునీల్ కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ వైస్ ఎంపీపీ జయరాం రెడ్డి రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి అధికారుల డుమ్మా



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో పలువురు మండల అధికారులు సమయం పది గంటలు దాటుతున్న కార్యాలయాల తలుపులు తీయలేని పరిస్థితి. ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 9 గంటల 30 నిమిషాలకు ప్రభుత్వ కార్యాలయాలు తలుపులు తెరిచి ప్రజా సమస్యల ఫిర్యాదులు స్వీకరించి 9 గంటల 45 నిమిషాల లోపల తహసిల్దార్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కావలసి ఉన్నది. అయితే ముగ్గురు నలుగురు అధికారులు తప్ప మిగిలిన అధికారులు డుమ్మా కొట్టారు. సమయపాలన పాటించకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేసి ఉన్న పరిస్థితి ఇక్కడ నెలకొంది. అయితే కార్వేటి నగరం మండలంలో సోమవారం కొన్ని ప్రభుత్వశాఖలు అధికారులు రాకనే తలుపులు తెరిచి కాళీ కుర్చీలతో దర్శనమిస్తున్నది.అందులో ఉపాధి, హౌసింగ్, వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖ తలుపులు తీయకపోగా వైద్యశాఖ అధికారులు సమయానికి వచ్చినా ఆఫీసు తలుపులు తెరవని పరిస్థితిలో పూర్తి నిర్లక్ష్య ధోరణిలో ఉన్నారు.

## శ్రీకొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## స్టాఫ్ గేమ్స్ పోటీల విజేతలకు అభినందనలు



**నగరి, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఈ నెల 08 వ తేదీన జరిగిన యూనివర్శిటీ స్టాఫ్ గేమ్స్ లో టెన్నిస్ సింగిల్స్ విభాగంలో నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన రాజనీతి శాస్త్ర విభాగం ఇంచార్జ్ డా. భాస్కర రాజు రన్నర్ గా నిలిచారని, అదే విధంగా త్రోబాల, బాల్ బ్యాడ్ మింటన్ మహిళా విభాగంలో బాటని అధ్యాపకు రాలు డా. అరుణకుమారి టీమ్ రన్నర్ గా నిలిచారని ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డా.భాస్కర రాజు, ఎన్.సి.సి. ఆఫీసర్ డా. భాస్కర్, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్స్ డా. వేణుగోపాల్, సుబ్రహ్మణ్యం, ఇతర అధ్యాపకులు విజేతలను అభినందించారు.

## గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో జి ఎస్ ఆర్ మాగ్నెట్ స్కూల్ లో బాలికలకు వైట్ రిబ్బన్ డే -16డే ఆక్టివిజం సందర్భంగా గుడ్ టచ్ బాడ్ టచ్ అనే అంశంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డాక్టర్ టి చైతన్య మాట్లాడుతూ విద్యార్థినులు తమ దయనందిన జీవితంలో గుడ్ టచ్ బాడ్ టచ్ ఎలా గుర్తించాలో ప్రదర్శన రూపకంగా వివరించారు. ప్రతి బాలిక ఈ అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ ఎం ఇంద్రాణి, పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి డి.యస్.సి పుస్తకాల వితరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గ్రేడ్ -1 గ్రంథాలయానికి డిప్యూటీ కమర్షియల్ టాక్స్ అధికారి యస్.హరి ప్రసాద్ 6 వేలు రూపాయల డీఎస్సీ పుస్తకాలను వితరణ చేశారు. సోమవారం అన్నమయ్య కూడలిలోని డిఎస్సి. పోటి పరిక్షకు సన్నద్ధం అయ్యేందుకు కావలసిన కొత్త తెలుగు అకాడమీ పుస్తకాలను గ్రంథాలయాధికారి జె.శివ ప్రసాద్ కి అందజేశారు. డీఎస్సీ పోటీ పరీక్షలకు సన్నిద్యమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు ఈ పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని హరి ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి జె.శివ ప్రసాద్ గ్రూప్ -2, డి.యస్.సి మెటీరియల్ గ్రంథాలయానికి అందించినందుకు యస్.హరి ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. మరింతమంది దాతలు ముందుకు వచ్చి గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## వేగంగా టీడీపీ సభ్యత్వ నమోదు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** సురేంద్ర నగరం పంచాయతీ పరిధిలో బూత్ నెంబర్ 105 లో క్లస్టర్ ఇంచార్జ్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం. రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం వారం లోపల పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి జనార్దన్ రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, కార్వేటినగరం డేటా అబ్జర్వర్ కిషోర్ మరియు బూత్ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, ఏకాంతం రాజు, శ్రీనివాస్ నాయుడు, బూతు లెవల్ ఏజెంట్ బాబు నాయకులు కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికతో హాజరుకావాలని ఆయన తెలిపారు. సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు తప్పక హాజరు కావాలన్నారు.

# జిల్లా పరిషత్ అతిథి గృహాలను వినియోగంలోకి తెచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలి

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ అతిథి గృహాలను వినియోగంలోకి తెచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సూచించారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవికుమార్ నాయుడు ఇతర అధికారులతో కలిసి జిల్లా పరిషత్ అతిథి గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ గడిచిన కొన్నేళ్లుగా వినియోగంలో లేక శిథిలావస్థలోకి చేరిన ఈ అతిథి భవనాలను మళ్లీ వినియోగంలో తేవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై ఎమ్మెల్యే జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. పాత భవనాలను రెనోవేషన్ చేస్తే సరిపోతుందా లేదా పూర్తిగా తొలగించి కొత్త భవనాలను నిర్మించాలా అనే అంశాలపై చర్చించారు. జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని తిరిగి వినియోగం లోకి తెచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈలు ప్రసాద్ నాయుడు, నవీన్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

# కన్నలి ఆగస్తీశ్వరాలయం దుస్థితికి గత వైసిపి పాలకులే కారణం

- **జీర్ణోద్ధరణ పేరుతో నిధులు దుర్వినియోగం**
- **టెండర్లలో మా ప్రమేయం లేదు**
- **తెలుగుదేశం నేత కన్నలి ప్రతాప్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధంగా తొట్టంబేడు మండలం పెద్దకన్నలి గ్రామం ఆగస్తీశ్వరాలయం దుస్థితికి గత వైసీపీ పాలకులే కారణమని తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి తెలిపారు. జీర్ణోద్ధరణ పేరుతో పైపై మెరుగులు దిద్ది కుంభాభిషేకం నిర్వహించి నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. దాని ఫలితంగానే ఈ రోజు చిన్నపాటి వర్షానికి స్లాబు నుంచి నీరు లీకేజీకి కారణమని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయం పాలనతో పాటు టెండర్ల విషయంలో తన ప్రమేయమేమి లేదని స్పష్టం చేశారు. ఒక పత్రికలో తన కనుసన్నల్లో అన్నీ సాగుతున్నట్లుగా వచ్చిన కథనాన్ని ఖండిస్తూ సోమవారం ఆయన ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో తమ స్వగ్రామం పెద్దకన్నలి ఆగస్తీశ్వరాలయ జీర్ణోద్ధరణ పనులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఆ మేరకు పనులు చేపట్టిన వారు పైపై మెరుగులు దిద్దారు తప్ప ఆలయ మరమ్మతులు గురించి మాత్రం పట్టించుకోలేదన్నారు. అప్పటి ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదన్నారు. కానీ కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారని చెప్పారు. వారు ఆలయం విషయంలో తప్పుల చేసి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ విషయమై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆలయ గత కార్య నిర్వహణాధికారి విచారణకు ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. సదరు అధికారి బదిలీపై వెళ్లడంతో విచారణ సాగలేదన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆగస్తీశ్వరాలయ స్లాబు నుంచి ఉరుపు వస్తోందని తెలిపారు. ఈ విషయాన్ని గ్రామస్తుల తరపున ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. స్పందించిన ఆయన ఆలయ మరమ్మతులకు హామీ ఇచ్చారని తెలిపారు. అంతేగాక శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనలో తన జోక్యమేమీ లేదన్నారు. ఆలయ టెండర్లు తన కనుసన్నల్లోనే జరుగుతున్నాయనేది అవాస్తవమని చెప్పారు. ఎక్కడ కూడా తాను కానీ తనకు సంబంధించిన వ్యక్తులకు కానీ టెండర్లను తీసుకోలేదనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పటికీ అధికారాన్ని ఉపయోగించుకుని దుర్వినియోగానికి ఎప్పుడూ ఎక్కడా పాల్పడలేదని స్పష్టం చేశారు. స్వహతాగా మా గ్రామంలో అట్టల పరిశ్రమను స్థాపించి స్థానికంగానే కాక పరిసర ప్రాంతాలు వారికి ఉపాధి చూపుతున్నామని చెప్పారు. సాయం చేయడమే తప్ప తప్పులు చేసి ఎలెత్తిచూపించుకునే రకంకాదన్నారు. అయితే ఎటువంటి తప్పులు చేయకపోయినా చేసినట్లు చూపి ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోవాలని సూచించారు. ఇకపై ఇటువంటి నిరాధర ఆరోపణలు చేస్తే న్యాయపరమైన చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుందని తెలిపారు.

# రైతుకు భీమా పంట భీమా

**- భీమాతో పంటకు రక్షణ కవచం**

**- మండల వ్యవసాయ శాఖ అధికారి జి.ప్రవీణ్**

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** రబీ సీజన్లో పంటలను సాగు చేసే రైతులు తప్పనిసరిగా పంటలకు భీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.ప్రవీణా అన్నారు.సోమవారం మండల కేంద్రమైన పెళ్లకూరు రైతు భరోసా కేంద్రం నందు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన స్కీమ్ ద్వార ఫ్యూచర్ జనరల్లీ ఇండియా ఇన్సూరెన్సు లో మండలంలో ఉన్న ఒక్కరైతు పంట భీమా నమోదు చేసుకొవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ జనరల్లీ ఇండియా ఇన్సూరెన్సు రాష్ట్ర మేనేజర్ ప్రశాంత్ మాట్లాడుతూ మండలంలో వరి సాగు చేస్తున్న రైతులు భీమా మొత్తానికి 42000 రూపాయాలకు ఎకరానికి రైతు 630లు చెల్లించాలని, అదేవిదంగా వేరుశెనగ సాగు చేస్తున్న రైతులు భీమా మొత్తానికి రూ.30000లకు ఎకరానికి 450 రూపాయలు చెల్లించాలని వారు తెలిపారు.అనంతరం పంట భీమాను దగ్గరలో ఉన్న సి.ఎస్.సి సెంటర్‌లో కాని, మీసేవలో కాని, బ్యాంకులో గాని పంట భీమా నమోదు చేసుకోవచ్చు వరన్నారు.మండలంలో ఉన్న ప్రతి రైతు ఈ స్కీమ్ ని ఉపయోగించుకోవాలని తెలియచేసారు. కార్యక్రమంలో ఫ్యూచర్ జెనరల్లి ఇండియా ఇన్సూరెన్స్ జిల్లా మేనేజర్ విశాల్, రూపేష్, డివిజన్ అధికారి పసల సురేష్ బాబు, శ్రీనివాసులు రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.






### భూ సమస్యలు తక్షణమే పరిష్కరించే వేదిక

# రెవెన్యూ సదస్సులు

**-తహసీల్దార్ శైలకుమారి**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో భూ సమస్యలను తక్షణమే పరిష్కరించే వేదిక రెవిన్యూ సదస్సు అంటూ దొరవారిసత్రం తాసిల్దారి శైలకుమారి అన్నారు. ఆమె సోమవారం మండల పరిధిలోని నెల్లూరు పల్లి పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్స ను నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల చెంతనే రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ సదస్సులను నిర్వహిస్తుందని, దీర్ఘకాలంగా అపరిష్కతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభించే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని తహసిల్దార్ తెలిపారు. ముటేషన్,భూసర్వే కు సంబంధించి పలు అర్జీలు రెవెన్యూ సదస్సులో రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, సర్పంచ్ గోపిరెడ్డి, ఆర్ఐ మోదుగుల ప్రవీణ్ రాయల్, వీఆర్వో రమేష్, సర్వేర్ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 34 వినతులు : కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ప్రజల నుంచి 34వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. సుమారు 34మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. అలాగే గొల్లవానిగుంట, శ్రీనివాసపురంలో డ్రెయినేజీ కాలువలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, టౌన్ బ్యాంక్ సమీపంలో రాత్రుల్లో టిఫిన్ బండ్లు ఉండడంతో తాగుబోతుల సమస్య ఎక్కువగా ఉంది పరిష్కరించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కోసం నగదు కట్టామని, ఇండ్లు ఇవ్వలేదని డబ్బులు తిరిగి ఇవ్వాలని, పక్కింటివారి చెట్టు మాఇంటిపై పడేలా ఉంది. కత్తిరించాలనీ, శెట్టిపల్లిలో రోడ్లు, విద్యుత్ దీపాలు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, శివజ్యోతి నగర్‌లోని అంధుల శరణాలయం వద్ద సమస్యలు పరిష్కరించాలని, గోవింద నగర్ వద్ద డ్రెయినేజీ కాలువ నిర్మాణం కొరకు రోడ్డు తవ్వి వదిలేశారని, బ్యాంక్ కాలని ప్రజల సౌకర్యార్థం పార్కుల్లో మరమ్మత్తులు చేయించాలని, కారుణ్య నియామకాల్లో ఉద్యోగం ఇప్పించాలని కమిషనర్‌ను ప్రజలు కోరారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, సెక్రటరీ రాధిక, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, మేనేజర్ హాసిమ్, డిఈలు, ఏసిపిలు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలోని ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

### అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్, ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని స్థానిక జిల్లా ఏ ఆర్ పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రజల నుండి 34ఫిర్యాదులను అడిషనల్ ఎస్పీ స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఒక వికలాంగుడు వచ్చాడని తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ, అతని వద్దకు స్వయంగా వెళ్లి సమస్యను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను నిర్దేశిత గడువు లోగా ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, వాటిని సమర్ధవంతంగా తీర్చాలంటూ, అడిషనల్ ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి, అడిషనల్ ఎస్పీ చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ టి.సాయినాథ్ కలిసి తమ సమస్యలను వినిపించారు.

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ అశోక్‌బాబు



**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ అశోక్ బాబులు వేర్వేరుగా దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీర్వాదంతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. చక్కటి వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండుతున్నాయని అన్నారు. నదులు పూర్తి స్థాయిలో పరవళ్లు తొక్కుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు.



# ఏడు గంగమ్మలు జాతరకు పటిష్ట బందోబస్తు

### అడిషనల్ ఎస్పీ రవి మనోహరచారి, శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహామూర్తి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగమ్మల జాతరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తిరుపతి జిల్లా అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగమ్మలు జాతర జరిగే ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిఎస్పి కే.నరసింహమూర్తి. శ్రీకాళహస్తి పట్టణం, రూరల్, టూ టౌన్, బుచ్చినాయుడు కండ్రిగ సిఐలు పాల్గొన్నారు.



# గంజాయి స్మగ్లర్లపై పోలీసులు ఉక్కు పాదం

### ఆరుగురు నిందితుల అరెస్ట్... పరారీలో ఇద్దరు

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** మాదక ద్రవ్యాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం గంజాయి, మాదకద్రవ్యాల స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతుందని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు అన్నారు. నాయుడుపేటలో గంజాయి స్మగ్లర్లపై పట్టణ పోలీసులు ఉక్కు పాదం మోపారు. నాయుడుపేట రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు రూ 3లక్షల విలువ చేసే 25 కేజీల గంజాయిని తరలిస్తున్న ముఠాను నాయుడుపేట పోలీసులు పట్టుకున్నారు. గంజాయి ముఠా అరెస్టుపై స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ బాబీల ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. డీఎస్పీ చెంచుబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవిమనోహర ఆచారి పర్యవేక్షణలో అక్రమ గంజాయిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో నాయుడుపేట రైల్వేస్టేషన్ సమీపంలో అక్రమంగా గంజాయి రవాణా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడిలో ఆరుమంది గంజాయి స్మగర్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల విలువ చేసే 25 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరి పరారీలో ఉండగా వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. గుంటూరు జిల్లా ఆత్మకూరు నుంచి ఇద్దరు వ్యక్తులు గంజాయిని నాయుడుపేటకు సరఫరా చేస్తుండగా పట్టణంలోని నలుగురు వ్యక్తులు వీటిని విక్రయిస్తున్నారన్నారు. ఈ అక్రమ గంజాయి రవాణాలో నలుగురు పురుషులు ఉండగా మరో ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలియజేశారు. అక్రమ గంజాయి రవాణా చేస్తున్న స్మగ్లర్ల అరెస్టులో కృషిచేసిన నాయుడుపేట అర్బన్ సీఐ బాబితో పాటు ఎస్ఐ భవానీలక్ష్మి, శ్రీనివాసులు రెడ్డితో పాటు పోలీస్ సిబ్బందిని అభినందించారు.




జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం చంద్రబాబు నాయుడు ఎస్టీ కాలనీ నందు సోనియా గాంధీ జయంతి వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని అన్నదానం చేసి ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకు లు మాట్లాడుతూ పేదల కోసం ప్రాణాలు అర్పించి ప్రజల కోసమే జీవిస్తూ ప్రజలతో మమేకమై నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక కుటుంబం గాంధీల కుటుంబమని భారతదేశానికి బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ నాయకులు కరీముల్లా, మునిరాజా, ఆంటోనీ, తిరుపాల్, రేణిగుంట మండల నాయకులు రాహుల్, చిరంజీవి, ప్రభాస్, బాబు, సాయి, శ్రీకాళహస్తి మండల నాయకులు నవీన్, ధన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొటార్లు లేక రోడ్లపైనే ధాన్య నూర్పిడి



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలో పలు గ్రామాలలో కోసిన పంట నూర్పిడి చేయడానికి కొటార్లు లేక రొడ్డుపైనే నూర్పిడి చేస్తున్నారు. చౌడేపల్లి బోయకొండ రహదారి పై ఊటూరు దగ్గర కోసిన వరిపంటను ఆరబెట్టుకోవడానికి రొడ్డును ఉపయోగిస్తున్నారు. ఇలా రోడ్లపైన ఎక్కడ పడితే అక్కడ ఆరబెట్టుకొని రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.కాబట్టి వాహన చోధకులు తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదినం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదినోత్సవాన్ని పీపుల్స్ నర్సింగ్ హోమ్‌లో పిసిసి తాజా మాజీ జనరల్ సెక్రెటరీ ఎస్ బత్తయ్య నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఇర్ల గోపి. శెట్టిపల్లి శివయ్య ఎస్ నాగూర్య. గల్ల రమణయ్య. మోహన్. తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కి పూర్వ వైభవం తీసుకొస్తాం...



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియో జక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఐరాల లోకేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద సోమవారం కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, చాక్లెట్లు పంచారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేస్తామని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో వైస్ షర్మిలా రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. తిరుపతి డిస్టిక్ మైనార్టీ నాయకులు కలిందర్, ఎన్ఎస్‌యుఐ స్టూడెంట్ నాయకులు మల్లికార్జున్, శివ బాలాజీ, సీనియర్ నాయకులు రామ్మూర్తి, మహిళ నాయకులు ఉషా రెడ్డి, పార్వతి, వాసవి, తదితరులు పాల్గొన్నారు.

## జెవివి ఆధ్వర్యంలో గర్భిణులకు భోజనాలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు నిరుపేద గర్భిణీ స్త్రీలకు భోజనాలను ందచేశారు. సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ షరీనా గర్భిణిలకు అందజేశారు. డాక్టర్ షరీనా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణీ స్త్రీలకి 11 సంవత్సరాలుగా నిరంతరాయంగా భోజనాలు అందించడం గూడూరు జెవివికె సాధ్యమని తెలిపారు. పౌష్టికాహారం తీసుకొని ఉచిత డెలివరీ అయినట్లయితే ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు ఐదు వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. జన విజ్ఞాన వేదిక ఆసుపత్రి నందు బ్లడ్ క్యాంపు, స్కావెంజర్స్ కి పలసరుకులు, గర్భిణి స్త్రీలకు భోజనాలు, కోవిడ్ టైంలో ఆక్సిజన్ సిలిండర్లు, అందిస్తున్నారని అన్ని విధాలా సహకరిస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులందరికీ ఆసుపత్రి సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచునారాయణ, ప్రభాకర్, ఆనంద్, సుబ్బారావు, మస్తాన్, జగదీష్, పవన్, సాయి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## చంగయ్యపై దాడి చేసిన గుండాలను అరెస్టు చేయండి

### - ప్రజాసంఘాల ఐక్యవేదిక ధర్నా



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ చంగయ్య పై బజరంగ్దళ్ గూండాలు డిసెంబర్ రెండవ తేదీన ఛాంబర్ నుంచి బయటకు లాగి దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక తరపున ఈరోజు యూనివర్సిటీలోని అంబేద్కర్ విగ్రహం నుండి ప్రదర్శనగా వెళ్లి ఏడీ బిల్డింగ్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వైస్ ఛాన్సర్ ఆచార్య అప్పారావు చాంబర్లో జరిగిన విషయాన్ని వివరంగా తెలియజేసి అర్జీ సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఇంతటి దారుణం జరిగి వారం రోజులు అవుతున్న పోలీసులు రౌడీలను అరెస్టు చేయకపోవడం సోచనీయమన్నారు. గుండాలకు మద్దతుగా బిజెపి నాయకులు నిలబడ్డారన్నారు. బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు ప్రొఫెసర్ పైనే కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందని వాపోయారు. ఎస్వీ యూనివర్సిటీలో అధ్యాపకులకు, విద్యార్థులకు సిబ్బందికి ఏమి రక్షణ ఉంటుందని విమర్శించారు. పోలీసుల సమక్షంలోనే ఈ దాడి జరిగినా దోషులను వదిలిపెట్టడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. బజరంగ్దళ్ నాయకులను హరే రామ హరే కృష్ణ గుడిలో సన్మానించిన రామదాసు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయంలో దళితులకు రక్షణ కరువైందనడానికి ఇంతకన్నా తార్కారణమేమిటిని ప్రశ్నించారు. ఇదే యూనివర్సిటీలో చదివిన ముఖ్యమంత్రి, ధర్మాన్ని కాపాడతామని గొంతులు చించుకునే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సమస్యపై ఎందుకు స్పందించలేదో సమాధానం చెప్పాలని కోరారు. వైస్ ఛాన్సర్ స్పందిస్తూ అరెస్టు చేయకపోవడం అన్యాయమని, ఎస్పీ గారికి తాను లేఖ రాసి అరెస్టు చేసేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఆర్పిఐ దక్షిణ భారత అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ మతోన్మాదుల అరాచకాలకు హద్దు పద్దు లేకుండా పోయిందని తెలిపారు. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులను సమీకరించి పెద్ద ఎత్తున నిరసన చేపడుతామని హెచ్చరించారు. విశ్రాంత న్యాయమూర్తి గుర్రప్ప మాట్లాడుతూ పోలీసులు మతోన్మాదులకు మద్దతిస్తున్నట్లుగా ఈ ఘటన సూచిస్తున్నదని తెలిపారు. అగ్రకులాలు, పెత్తందారులు ప్రొఫెసర్ చెంగయ్యను బలి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం తిరుపతి జిల్లా ఎస్పీ కి నాయకులు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆయన స్పందిస్తూ విచారణ చేసి తప్పక దోషులను అరెస్టు చేస్తామని ఇప్పటికే కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ చైర్మన్ పరమశివన్ , సెక్రటరీ నాగేశ్వరరావు, టిటిడి ఉద్యోగ సంఘ నాయకులు ప్రసాదరావు, అంబేద్కర్ భవన్ సబ్ కమిటీ, పున్నాకు సురేష్, కాణిపాకం రాజేష్ , గిరి,అధ్యాపకులు గోపి, వి సీ కే నాయకులు రమేష్ బిఎస్పి నాయకులు విజయ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, సిపిఎం నగర కార్యదర్శి వేణు, ఎన్ .మాధవ్ సిఐటియు జిల్లా కార్యదర్శి జయచంద్ర, ఆర్ లక్ష్మి, ఐద్వా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు జయంతి, డాక్టర్ సాయి లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, అశోక్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు సదా, దళిత నాయకులు శివరాజ్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ శ్రీనివాసులు, సాహితీ స్రవంతి నాయకులు ఓ వెంకటరమణ, బుజ్జి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** యూపీఏ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు, రాజ్య సభ సభ్యురాలు అయిన సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఘనంగా నిర్వహించారు. నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోనియా గాంధీ చిత్రపటం నుంచి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరికీ కేక్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ సోనియా గాంధీ తన భర్త, భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హత్య జరిగిన ఏడేళ్ల తర్వాత 1998లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారని అన్నారు. ఇరవై రెండు సంవత్సరాలు అంటే 2017 వరకు ఆ పదవిలో సోనియా గాంధీ కొనసాగారని తెలిపారు. 2019లో తిరిగి పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి మరో మూడు సంవత్సరాలు కొనసాగారని వివరించారు. పార్లమెంటరీ చైర్ పర్సన్ గా, పార్టీ అధ్యక్షురాలిగా ఎంతో బాధ్యతతో వ్యవహరించారని చెప్పారు. ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో పురోగతి సాధించిందని అన్నాడు. శ్రీమతి సోనియాగాంధీ ఆ శ్రీనివాసుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ విభాగం పరిశీలకులు మార్టిన్ లూథర్, పిసిసి ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డిలు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సతీమణిగా ఆమె ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. ఈ సందర్భంగా వారు సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఈ దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఆయన సతీమణిగా సోనియా గాంధీ సైతం ఈ దేశ ప్రగతికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, పిసిసి బీసీ సెల్ కార్యదర్శి గోపి గౌడ్, ఎస్ సి విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్రబాబు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి తలారి గోపి, ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు రామచంద్రయ్య, నాయకులు వై సుబ్రహ్మణ్యం, చిన్నయ్య, మణి, పవన్, యుగంధర్, పద్మనాభం, వెంకటరామయ్య, రాజు, పవన్, మస్తాన్, భార్గవ్, హరి తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషణపై అవగాహన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి. రాస్ మహిళా వాణి, శ్రీకాళహస్తి సంయుక్తంగా కెవిబి పురం మండలం కొత్తూరు, కొత్తూరు హరిజనవాడ గ్రామాలలో మెగా ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించి గ్రామంలో పశువులకు. జీవాలకు చికిత్స అందించి అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త. హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీనివాసులు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం రైతులు కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి. వ్యవసాయంలో పంటల సాగుతో పాటు. పశుపోషణ ప్రాముఖ్యత గురించి వివరించారు. పశు వైద్య శిబిరంలో భాగంగా వచ్చిన ఆవులు,మేకలు, గొర్రెలు, కోళ్ళు మొదలగు జీవాలకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించి ప్రధానంగా అమ్మోరు, ముద్ద చర్మం వ్యాధి, నోటి పుళ్ళ వ్యాధి, జలుబు,చర్మ వ్యాధులు, పశువులలో పిరుదుల సమస్యలను గుర్తించి వాటికి అవసరమయిన చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు. తదుపరి డీవార్మింగ్‌లో భాగంగా పశువులకు పురుగులు. మందు. పిరుదుల నివారణ మందు స్ప్రే చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాస్త్రవేత్త డా. డి.అనూష ప్రస్తుతం పశువులలో వచ్చే వివిధ సీజనల్ సమస్యలకు గుర్తింపు లక్షణాలు, నివారణ చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్త రాము కుమార్, రాస్ – మహిళా వాణి ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేష్, సిబ్బంది శంకరయ్య, వినోద్, ముఖేష్, స్వరూప, పశు వైద్య సహాయకులు, గ్రామ సర్పంచ్ శ్రీ సుబ్రహ్మణ్యం, రైతులు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు భోజన ప్లేట్ల వితరణ

**తడ, మేజర్ న్యూస్:** మండలంలోని తడ కండ్రిగ ప్రాథమిక పాఠశాల నందు సూళ్లూరుపేట కు చెందిన కీ శే జి. నాగభూషణం జ్ఞాపకార్థం వారి కుమారుడు జి. సురేంద్ర బాబు ప్రభుత్వ పాఠశాలలో చదివే సుమారు 150మంది పేద విద్యార్థులకు సోమవారం భోజన ప్లేట్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## శివాలయాల్లో కార్తిక సోమవారం పూజలు



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** మేజర్ పంచాయతీలో ఉన్న శివాలయాల్లో కార్తిక నెల నాలుగవ సోమవారం ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో దీపారాధన నిర్వహించి ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ సస్పెన్షన్లను రద్దుచేసి విధులలోకి తీసుకోవాలి

**- ఎస్‌డబ్ల్యుఎఫ్ రామకృష్ణ**



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** విధుల్లో సిబ్బందిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజనల్ కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు డిపో ఎదుట సాగుతున్న ఆందోలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో సహాయ ప్రచార కార్యదర్శి కత్తి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. రీజినల్ నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పటికైనా డిపో మేనేజర్ స్పందించి అక్రమ సస్పెన్షన్లను రద్దుచేసి ఉద్యోగులను విధులలోకి తీసుకోవాలని కోరారు. డిపో లో ఉన్న అన్ని రకాల ఉద్యోగులు, అధికారులు కలిసి మెలిసి ఉంటేనే అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఇతర సంఘాలు కూడా ఈ నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకటగిరి డిపో ఎస్‌డబ్ల్యుఎఫ్ కమిటీ పూర్తి మద్దతును తెలియజేస్తూ ఎంఎస్ నారాయణ, పాండురంగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సీనియర్ నాయకులు ఎం శేషయ్య, సిహెచ్ రాము, జివి రమణయ్య, ఎ శీనయ్య, భాస్కర్, పి రవీంద్ర గ్యారేజీ సిబ్బంది, సిఐటియు గూడూరు పట్టణ కమిటీ నాయకులు యస్.సురేష్, ప్రసాద్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## శుభమస్తు లక్కీడ్రా విజేత లోకేశ్వరి

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని వివి మహల్ రోడ్డులోని శుభమస్తు షాపింగ్ మాల్ లో సోమవారం లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. శుభమస్తు షాపింగ్ మాల అధినేతలు భయ్యా శ్రీనివాసులు, భయ్యా రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన లక్కీ డ్రాలో శ్రీసాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ రాలపల్లి సుధారాణి ముఖ్యఅతిథిగా హాజరై లక్కీ డ్రా నిర్వహించి విజేతను ఎంపిక చేసి విజేత లోకేశ్వరికి ఎలక్ట్రికల్ స్కూటర్ ను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి మాట్లాడుతూ పెద్ద పండుగలు పెద్ద ఆఫర్లతో శుభమస్తు షాపింగ్ మాల్ తమ కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. రానున్న క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని శుభమస్తులో ప్రత్యేక ఆఫర్లతో పెట్టి ప్రతి వెయ్యి రూపాయలు కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి ఒక గిఫ్ట్ కూపన్ ఇస్తున్నారన్నారు. ఈ మేరకు లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తున్నారని తెలిపారు. ఇందులో కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి బహుమతి ఇచ్చేందుకు లక్కీ డ్రా నిర్వహించి 40 స్కూటర్లు రెండు పెద్ద కార్లను ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యేకంగా శుభమస్తు షాపింగ్ మాల్ లో 1o1,1o2 ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. పెద్ద పండుగలకు పెద్ద పెద్ద బహుమతులు అందించేందుకు రానున్న న్యూ ఇయర్ క్రిస్మస్ సంక్రాంతి పండగలను ప్రజలందరూ వినియోగించుకొని శుభమస్తు బహుమతులను గెలుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ మేనేజర్ ముని శంకర్, వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యాంగులకు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను విభిన్న ప్రతిభాంతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని రుయా ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ ముని మురళీధర రావు పిలుపు నిచ్చారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం గిరిజన భవన్లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు సమాజంలోని అన్ని రంగాలలో వికలాంగుల హక్కులు, శ్రేయస్సును ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి ఏటా డిసెంబర్ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం చేపడుతున్నారన్నారు. ప్రపంచ జనాభాలో సుమారు 15 శాతం మంది ఏదో ఒక రకమైన వైకల్యంతో జీవిస్తున్నారని, మొత్తం జనాభాలో వికలాంగులు 80 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నివసిస్తున్నట్లు అంచనా అని పేర్కొన్నారు. దివ్యాంగుల పాస్లు, పర్సెంటేజీలు వంటి వాటి గురించి తెలిపారు. ఆర్టీసీ డీఎం డాక్టర్ బాలాజి ప్రత్యేక అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దివ్యాంగులు పడుతున్న కష్టాలు, విద్య, ఉద్యోగం, పాస్ల వెసులబాటు గురించి తెల్యిజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్రమణ్యం మాట్లాడుతూ వివిధ రంగాలలో విభిన్న ప్రతిభావంతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంచే లక్ష్యంతో 1992లో ఐక్యరాజ్య సమితి సాధారణ అసెంబ్లీ తీర్మాణం 47/3 ద్వారా ఈ దినోత్సవాన్ని ప్రతి ఏటా పాటంచాలని ప్రకటించిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిస్కారమే లక్ష్యంగా ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు తహసున్నీషా భేగం ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అడ్వైజర్ డాక్టర్ తానితా తులసి, సభ్యులు పాల్గొన్నారు.

## మనోధైర్యంతో క్యాన్సర్ వ్యాధిని నిర్మూలిద్దాం : డా. సంధ్య పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రతి మహిళ క్రమం తప్పకుండా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసుకొని, మనోధైర్యంతో క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలిద్దామని ప్రసూతి ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ సంధ్య పిలుపునిచ్చారు. రాష్ట్రీయ సేవాసమితి మహిళా పొదుపు సంఘాల సౌకర్యార్థం శ్రీవెంకటేశ్వర మెడికల్ కళాశాల, ప్రసూతి ఆసుపత్రి సహకారంతో సోమవారం తిరుచానూరులోని రాస్ క్లస్టర్ ఆఫీస్‌లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సంధ్య విచ్చేసి మాట్లాడారు. ప్రతి



మహిళ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసుకొని ఆరోగ్యంతో పాటు కుటుంబాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలలో గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయముఖ ద్వార క్యాన్సర్ బారిన పడకుండా డాక్టర్లు ఇచ్చేటువంటి సూచనలు సలహాలను పాటించి అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రాస్ సంస్థ మహిళల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. మానవ శరీరంలో బరువు తగ్గడం, క్రమంగా జ్వరం రావడం,తలనొప్పి రావడం, మూత్రనాలాలలో రక్తం రావడం, నిత్యం నీరసంగా ఉంటే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచి చర్యలు తీసుకుంటే క్యాన్సర్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చుని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది మహిళలకు బీపీ, షుగర్, హెపటైటిస్, పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎం సి, ప్రసూతి ఆస్పత్రి వైద్య బృందం, రాస్ సిబ్బంది నాగేశ్వర్ రావు, మునిరాజ, సువర్ణ రేఖ, భారతి, లలిత, కుచేంద్ర, కుమారి, ఎంఎస్ శారద, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## అవినీతి జబ్బు సమాజం గబ్బు...హెచ్చు మీరుతున్న అవినీతి

**- ధ్వంసం అవుతున్న వ్యవస్థ**

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** సమాజాన్ని నాశనం చేస్తున్న అతి పెద్ద వ్యాధి అవినీతి అని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరాది గీత తమ కార్యాలయం లో అవినీతి నిర్మూలణ దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు హేచ్చు మీరుతోంది.ఏ వ్యవస్థ తీసుకున్న కాదేది అవినీతికి అనర్హం అన్న రీతిలో కొనసాగుతోందని, అవినీతి నిర్మూలనకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని, పాలన వ్యవస్థలో అవినీతి విస్తరిస్తోందని, పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, అవినీతి నియంత్రణకు ప్రభుత్వ యంత్రాంగం సిబిఐ రాష్ట్రస్థాయిలో ఏసీబీ ఎన్ని వ్యవస్థలు తీసుకువచ్చిన అవినీతి మహమ్మారికే అడ్డుకట్ట వేయలేకపోతున్నారని, మనిషి వార్తనికి సాటి మనిషిని దోచుకోవడం పరిపాటిగా మారిందని, ఏ పని కావాలన్నా ప్రభుత్వ యంత్రాంగానికి సొమ్ము సమర్పించుకోవాల్సిందే ఉచితంగా అందాల్సిన సేవలకు సైతం వెలకట్టి అవినీతికి పాల్పడుతున్నారు పుట్టిన ధ్రువపత్రం నుంచి సచ్చిన దృపత్రం దాకా పొందాలన్నా యంత్రాంగానికి ప్రజలు కాసులు ఇవ్వాల్సిందే ఉచితంగా అందాల్సిన సేవలకు ప్రజల వద్ద నుంచి లంచం ఇవ్వనిదే పని జరగడం లేదు పలువురు ప్రశ్నించిన నిలదీసిన పనులు జరగలేదు. వ్యవస్థల్లో అధికార యంత్రాంగంలో మార్పు రాలేదు .అవినీతిపై నిలదీస్తే అందించాల్సిన సేవలు ఆపేస్తున్నారు. దీంతో సమాజం ప్రశ్నించడం ఆపేస్తోందని, ప్రజలు సంఘటితమై అవినీతిపై పోరాట బావుట ఎగరాయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అవినీతి చీడను తొలగించకపోతే ప్రజలు దుర్భర జీవితాలను ఎదుర్కోవాల్సిన దుస్థితి దాపురిస్తుందని, నేడు మౌలిక వసతులకు నోచుకోక ప్రజా



ధనం పక్కదారి పట్టి స్వార్థపరులు జేబీలు ఉండడంతో గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయింది కనీస మౌలిక వసతులు మృగ్యంగా మారాయి. రాజ్యాంగం అధికరణ 21 అందించిన హక్కులను సైతం పూర్తిస్థాయిలో ప్రజలు పొందలేక పోతున్నారు అవినీతి రూపంలో పాలకులు అధికార యంత్రాంగం కూరుకుపోతోంది.ప్రజల అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారిన అవినీతి మహమ్మారిని తుధముట్టించందే ప్రజలకు నిధి లేదు. పాలన వ్యవస్థ ప్రభుత్వం అధికార యంత్రాంగం న్యాయవ్యవస్థ సమన్వయంతో వికచుగా వ్యవహరిం చాలి అవినీతికి తావులేని సమాజాన్ని నిర్మించాలని, పౌరుల్లో చైతన్యం పెరగాలి ప్రజల అవస్థలకు కారణమైన అవినీతిని దూత ముట్టించేందుకు సిద్ధం కావాలని ఉత్తరాది గీత పేర్కొన్నారు.

## గర్భవతులు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ వినయ్ లు తెలిపారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రక్తహీనత రాకుండా ఎండు ద్రాక్ష, కర్జూరము, బాదం తరచు తీసుకుంటూ ఉండాలని అన్నారు. బెల్లం వేరుశనగ వుండలు, నువ్వుల ఉండలు, తాజా కూరలు, మొలకెత్తిన విత్తనాలు, చిరుధాన్యాలు తినడం వలన రక్తహీనత నివారించవచ్చని తెలిపారు. అలాగే గర్భస్థ, బాలింత సమయంలో రోజుకు రెండు ఐరన్ మాత్రలు తీసుకోవటం వలన కూడా రక్త హీనత రాకుండా కాపాడవచ్చు అన్నారు. వీటిని ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ తప్పకుండా పాటించాలని కోరారు. మాతా శిశు మరణాలు నివారించేందుకు ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పు చేసుకోవాలని సూచించారు. శిశువు పుట్టిన వెంటనే తల్లి బిడ్డకు ముర్రుపాలు పట్టాలని అన్నారు. అనంతరం ప్రతి గర్భిణీ స్త్రీ కు గుండెపరీక్ష, బిపి, షుగర్, ఉదర పరీక్షలు, రక్తపరీక్షలు, యూరిన్ పరీక్షలు వంటి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీహెచ్ఓ కాంతమ్మ, సూపర్వైజర్ పంకజ , ఎంఎల్ హెచ్ పీ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

